శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## జగనన్న ఇళ్ల నిర్మాణాల లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి



**కావలి మార్చి25 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న ఇళ్ల నిర్మాణాల లక్ష్యాలను త్వరితగతిన పూర్తిచేయాలని కావలి ఆర్డీఓ శీనానయక్ ఆదేశించారు. శనివారం కావలి మున్సిపాలిటి పరిధిలోని ముసునూరు జగనన్న మెగా లేఅవుట్‌ను వివిధ శాఖల అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉగాదికి గృహప్రవేశాలు చేయాల్సి ఉండగా కొన్ని పరిస్థితులవల్ల ఆలస్యమయ్యాయన్నారు. ఇప్పటికైనా జగనన్నఇంటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. లబ్దిదారులచేత గృహప్రవేశాలు చేయించాలన్నారు. అందరూ కలిసికట్టుగా సమన్వయంతో పనిచేసి ఈ ఇళ్లనిర్మాణ లక్ష్యాలను పూర్తిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముసునూరు జగనన్న మెగా లేఅవుట్‌లో వివిధ దశలలో ఉన్న నిర్మాణాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఆర్డీఓ వెంట కావలి మున్సిపల్ ఇన్‌చార్జి కమీషనర్ శ్రీనివాసులు, హౌసింగ్ అధికారులు, మున్సిపల్ అధికారులు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**వింజమూరు, మార్చి25ప్రభాతవార్త:** వింజమూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆవరణలో శనివారం ఎపి మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ ఎస్.పవన్‌కుమార్ శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈశనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ ఏడాది జిల్లాలో 16వేల హెక్టార్లలో రైతులు శనగపంటను సాగుచేశారన్నారు. అందులో వచ్చిన దిగుబడుల మేరకు 25శాతం పంట ఉత్పత్తులను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. 4500నుండి 5వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తారన్నారు. కనీస మద్ధతుధర 5,335రూపాయలను ప్రభుత్వం ప్రకటించిందన్నారు. వింజమూరు మండలంలో 700హెక్టార్లలో రైతులు శనగను పండించారన్నారు .ఈ నేపథ్యంలో రైతులు ముందుగా ఇ-క్రాప్ ద్వారా పంటను నమోదు చేసుకొని ఆయా గ్రామాల్లోని విఎఎల ద్వారా సిఎం యాప్ నందు పొందుపరచాలని తెలిపారు. అనంతరం రైతులకు పంటను కొనుగోలు చేసే సమయాన్ని తెలియజేస్తామన్నారు. తాజాగా వర్షాలు పడిన నేపథ్యంలో పంటను ఇంటివద్దే ఆరబెట్టి గింజలను శుభ్రపరచి కొనుగోలు కేంద్రానికి తీసుకురావలన్నారు. కేంద్రానికి వచ్చే సమయంలో ఆధార్‌కార్డ్, పట్టాదార్‌పాస్‌బుక్‌లు, బ్యాంక్ అకౌంట్ జెరాక్స్‌లు వెంట తీసుకురావాలన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు నాణ్యతాప్రమాణాలను పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరం కొనుగోలు చేసిన పంటకు 15రోజుల వ్యవధిలో రైతుల అకౌంట్‌లో నగదు జమవుతుందన్నారు. ఈకార్యక్రమంలో మార్క్‌ఫెడ్ ప్రతినిధి వేణు, స్థానిక సిఇఒ మేకల రమణయ్య ,మండల రైతు సంఘం నాయకులు మద్దూరు రాజగోపాల్‌రెడ్డి, గణపం పెద మాలకొండారెడ్డి , పల్లాల మధుసూధన్‌రెడ్డి, సొసైటీ సిబ్బంది ఎం.శ్రీనివాసులురెడ్డి, రాధిక, సిబ్బంది పాల్గొన్నారు.

## రైలు ఢీకొని వ్యక్తి మృతి

**నెల్లూరు క్రైమ్, మార్చి25, ప్రభాతవార్త** నెల్లూరు రైల్వే స్టేషన్ సమీప దూరంలో రంగనాయకులపేట గేటు వద్ద రంగనాయకులపేట గోపురం వీధిలో నివాసం ఉంటున్న పులి వెంకటేశ్వర్లు(60) పట్టాలు దాటుతుండగా గౌహతి ఎక్స్ప్రెస్ ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. నెల్లూరు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## చలంచర్ల సచివాలయాన్ని తనిఖీచేసిన డి.ఎ.ఒ



**కావలి రూరల్, మార్చి25, ప్రభాతవార్త:** కావలి రూరల్‌మండల పరిధిలోగల చలంచర్ల గ్రామ సచివాలయాన్ని కావలిడివిజనల్ అభివృద్ధి అధికారి కనకదుర్గాభవాని శనివారం ఆకస్మికంగ తనిఖీచేశారు. సచివాలయ రికార్డులు పరిశీలించి పంచాయతీ కార్యదర్శికి, సచివాలయ సిబ్బందికి తగు ఆదేశాలు జారీచేయడం జరిగింది ఆయుష్మాన్‌భారత్ మరియు ఇతర సంక్షేమ కార్యక్రమాల అమలుపట్ల ప్రత్యేకశ్రద్ద వహించాలని తెలియజేశారు. అక్కడవున్న మహిళలతో ఆదార్‌నమోదుపట్ల అవగాహన కల్పించడం జరిగింది. 2010నుంచి 2016 సంవత్సరం వరకు వున్న ఆదార్‌కార్డులను ప్రతివక్కరు ఆపరేషన్ చేయించుకోవలసిందిగ కోరారు. అక్కడేవున్న చెత్తనుంచి సంపద తయారికేంద్రాన్నికూడా పరిశీలించి తడి, చెత్త పొడిచెత్తను ఏవిదంగ వేరుచేయాలి సేకరించిన చెత్తద్వార వర్మి తయారుచేయడానికి సంబందించి పలుసూచనలు జారిచేశారు. ఈకార్యక్రమంలో ఎం.పి.డి.ఒ అమ్మిశెట్టి వెంకటసుబ్బారావు, పంచాయతి కార్యదర్శి శ్యామ్‌సుందర్, పంచాయతి సర్పంచ్, సచివాలయసిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## సమాజంలో విద్యే ఉజ్వలభవిషత్




**కావలి రూరల్, మార్చి25, ప్రభాతవార్త:** సమాజంలో విద్యే ఉజ్వలభవిషత్‌గా భావించి ప్రతి విద్యార్థి ఉన్నతవిద్యను అభ్యసించాలని ఐ.టి.డి.ఎ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ మంద రాణి తెలియజేశారు. కావలి పట్టణంలోని ముసునూరు ఆంధ్రప్రదేశ్ గురుకుల గిరిజన పాఠశాలలో పదవతరగతి శనివారం విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిదిగ డాక్టర్ మందా రాణి పాల్గొని మాట్లాడారు విద్యార్థులు ఎలాంటి ఆందోళనలకు గురికాకుండ పరీక్షలువ్రాసి మంచిమార్కులతో ఉత్తీర్ణులు కావాలని కోరారు. మరో అతిథి జిల్లా గిరిజన సంక్షేమదాకారి పరిమణ మాట్లాడారు. విద్యార్థినులు ఒక ప్రణాళిక ప్రకారం విద్యనభ్యసంచి మంచి మార్కులతో పదవతరగతి పాసై పాఠశాలకు మంచి గుర్తింపుతేవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎ.పి గురుకులు పాఠశాల సమన్వయకర్త డాక్టర్ దేవసహాయం, పాఠశాల ప్రిన్సిపల్ శ్యామ్‌సుందర్, ప్రముఖ సామాజికవేత్త ముదిగండ్ల మాలకొండారెడ్డి, ఆర్ సుబ్బారావు, జయప్రకాష్, రత్నం స్కూల్ కమిటి చైర్మన్ దేవసహాయం, ఉపాద్యాయులు, తల్లి దండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

## బుల్లెట్ వాహనాలపై ఉక్కు పాదం



**నెల్లూరు క్రైమ్, మార్చి25, ప్రభాతవార్త** నగరంలో రోజురోజుకు పెరుగుతున్న శబ్ధకాలుష్యాన్ని నివారించే దిశగా జిల్లా ఎస్పీ విజయరావు ఆదేశాలతో ట్రాఫిక్ డిఎస్పీ సుభానిభాషా ఆధ్వర్యంలో శనివారం బివినగర్ ప్రాంతంలో ట్రాఫిక్ సబ్‌ఇన్స్పెక్టర్ నాగరాజు నేతృత్వంలో అధిక శబ్దాన్ని ఇచ్చే సైలెన్సర్లతో నడుపుతున్న బులెట్ వాహనాలపై ఉక్కుపాదం మోపారు. ఈ సందర్భంగా అధిక శబ్ధం వచ్చే సైలెన్సర్లను తొలగించారు. ఇక మీదట వాటిని బిగించుకొని నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని వాహనదారులకు వివరించారు. బుల్లెట్ వాహనాలు నడిపూ ప్రతి వాహనదారుడు కంపెనీ ఇచ్చేసైలెన్సర్ మాత్రమే వాడాలని అధిక శబ్ధం వచ్చే సెలెన్సర్‌లు వాడొద్దని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశపరీక్షకు దరఖాస్తు గడువు పొడిగింపు

**చేజర్ల, మార్చి25 ప్రభాతవార్త:** గురుకుల పాఠశాలల్లో ప్రవేశం పొందేందుకు వ్రాసే ఎంట్రన్స్ పరిక్షకు గడువుతేదీని పొడిగించినట్లు ఆదూరుపల్లి అంబేద్కర్ బాలయోగి గురుకులం ప్రిన్స్‌పాల్ భీమవరపు శైలజాకుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ 4వ తరగతి పూర్తయినవారు 5వ తరగతిలోకి, 10వ తరగతి చదువుతున్నవారు ఇంటర్మీడియట్‌లో ప్రవేశానికి నిర్వహించనున్న ఎంట్రన్స్‌టెస్ట్‌కు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 24తో గడువు ముగిసింది. సాంకేతిక సమస్యల కారణంగా ఎక్కువమంది దరఖాస్తు చేసుకొనలేకపోవడంతో దరఖాస్తు గడువును ఈనెల 31వరకు పొడిగించినట్లు ప్రిన్స్‌పాల్ శైలజాకుమారి తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు అవసరమైన సర్టిఫికేట్లతో గురుకుల పాఠశాలలో కానీ, ఆన్‌లైన్‌లో కానీ నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు.

# వైయస్సార్ ఆసరా మూడో విడత నగదు విడుదల



**నెల్లూరు అర్బన్, మార్చి25, ప్రభాతవార్త** వైయస్సార్ ఆసరా మూడోవిడత రాష్ట్ర వ్యాప్తంగా 7.98లక్షల మహిళా సంఘాలలోని 78.94లక్షల అక్కచెల్లెమ్మలకు లబ్ధి చేకూరేలా 6,419.89కోట్ల రూపాయలు నేరుగా మహిళా సంఘాల పొదుపు ఖాతాలలో జమచేసి కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం ఏలూరు జిల్లా, దెందులూరు నుండి బటన్ నొక్కి జమ చేశారు. అందులో భాగంగా నెల్లూరు నగరంలోని శ్రీ వెంకటేశ్వర కస్తూరిభా కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన వైయస్సార్ ఆసరా మూడోవిడత లబ్ధి పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖమంత్రి గోవర్ధన్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, శాసన మండలి సభ్యులు చంద్రశేఖర్‌రెడ్డిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని మహిళలకు అండగా నిలుస్తూ వారు ఆర్థిక స్వాలంబన సాధించేలా రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన పాదయాత్ర సమయంలో స్వయం సహాయక సంఘాలలో ఉన్న మహిళల ఆర్థిక ఇబ్బందులను కళ్ళారా చూసి, చలించి, తన ప్రభుత్వం వచ్చిన తక్షణమే అక్కచెల్లెమ్మలకు ఉన్న పొదుపు సంఘాల బ్యాంకు ఋణాల మొత్తాన్ని 4విడతల్లో పొదుపు సంఘాల ఖాతాల్లో నేరుగా అందిస్తానని తెలియజేయడం జరిగిందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఇప్పటికే రెండు విడతలు గా చెల్లించడం జరిగిందన్నారు. మూడో విడత నిధులను నేడు పంపిణీ చేయడం జరుగుతుందని మంత్రి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ పథకం వల్ల మహిళా సాధికారత మరింత మెరుగుపడి, పేద మహిళా సాధికారత మరింత మెరుగుపడి, పేద మహిళల యొక్క ఆర్థిక ఉపరొగతి దోహదపడుతుందన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ వైయస్సార్ ఆసరా పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే రెండు విడతల్లో 12,758కోట్ల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందని, నేడు మూడో విడత కింద రాష్ట్ర వ్యాప్తంగా 7.98లక్షల మహిళా సంఘాలలోని 78.94లక్షల అకచెల్లమ్మలకు లబ్ధి చేకూరేలా 6,419.89కోట్ల రూపాయలు నేరుగా మహిళా సఘాల పొదుపు ఖాతాల్లో జమచేస్తున్నట్లు మంత్రి గోవర్ధన్‌రెడ్డి వివరించారు. జిల్లాకు సంబంధించిన తొలి 2020-2021 సంవత్సరంలో 31,569సంఘాలలోని 3,09,877మంది 250.23కోట్ల రూపాయలు జమచేయడం జరిగిందని మంత్రి తెలిపారు. రెండో విడతలో 34,323సంఘాలలోని 3,28,646మందికి 285.18కోట్ల రూపాయలు జమచేయడం జరిగిందని, నేడు 3వ విడత 34,443సంఘాలలోని 3,29,815మందికి 290.17కోట్ల రూపాయలు జమ చేసినట్లు మంత్రి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివారెడ్డి జిల్లాలో వైయస్సార్ ఆసరా పథకం ఉద్దేశాన్ని, మూడోవిడత స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందజేసిన ఆర్థిక సహాయం వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా రూపొందించిన ముఖ్యమంత్రి సందేశం కరపత్రాన్ని, స్టిక్కర్‌ను మంత్రి గోవర్ధన్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం 3వ విడత ఆసరా పథకం కింద జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా 2,67,736మంది స్వయం సహాయక సంఘాల సభ్యులకు 237.96కోట్లరూపాయల మెగాచెక్కును మెప్మా ద్వారా 60,533స్వయం సహాయక సభ్యులకు 52.41కోట్ల రూపాయల మెగాచెక్కును మంత్రి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. తొలుత రాష్ట్ర వ్యావసాయ సహకార మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి చిరుధాన్యాల మహోత్సవ కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలలను సందర్శించి పిండివంటలను రుచి చూశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కృష్ణకిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# నేర సమీక్ష నిర్వహించిన ఎస్పీ





**నెల్లూరు క్రైమ్, మార్చి25, ప్రభాతవార్త** నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో నెలవారీగా నిర్వహించనున్న నేర సమీక్షను శనివారం జిల్లా విజయరావు నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా కొద్దిరోజుల క్రితం హఠాన్మరణం చెందిన ఆత్మకూరు సిఐకి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం జిల్లాలోని అన్ని స్టేషన్లో నమోదు అయ్యే సివిల్ కేసులు, ఫోక్సో కేసులు, అట్రాసిటీ కేసులపై ప్రభుత్వ న్యాయ్యవాదులు సలహాలు అందించారు. ప్రతి స్టేషన్‌లో నమోదయ్యే మహిళలపై లైంగిక వేధింపులు మరియు భార్యాభర్తల మనస్పర్తలు కేసులపై అలసత్వం ప్రదర్శించకుండా సత్వర న్యాయం అందించే విధంగా కృషి చేయాలని ఆయా స్టేషన్ల అధికారులను సూచించారు.

స్టేషన్లో పెండింగ్ కేసులపై ఆయా సర్కిల్ ఇన్స్పెక్టర్లు మరియు సబ్‌ఇన్స్పెక్టర్లతో సమీక్ష నిర్వహించి ఆదేశాలు జారీచేశారు. పెండింగ్ కేసులపై వేగవంతం చేయాలని అధికారులు సూచించారు. ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదుఅయినటువంటి రౌడీషీటర్ల వివరాలు, అనుమానాస్పద కదలికలు వంటి వాటిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని వివరించారు. జిల్లాలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలపై శాంతి భద్రతలను పటిష్టంగా అమలుపరిచి ఎక్కడా కూడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పనిచేసిన పోలీసులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హిమవతి, అన్ని డివిజన్ల డిఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# లిఫ్టులు పనిచేయక ఇబ్బందులు పడుతున్న రోగులు




**నెల్లూరు మార్చి 25, ప్రభాతవార్త-వైద్యం** ప్రభుత్వ పెద్దాసుప్రతి (జీజీహెచ్)లో రోగులకు కోసం ఏర్పాటు చేసిన 8 లిఫ్టులు కొన్ని నెలలుగా పనిచేయకపోవడంతో రోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే వాటిని వాడకంలోకి తీసుకురావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి, కార్యవర్గ సభ్యుడు మాదాల. వెంకటేశ్వర్లు, బత్తల. కృష్ణయ్యలు డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని దర్గామిట్టలో ఉన్న సర్వజన ప్రభుత్వ పెద్దాసుపత్రిలో లిఫ్టులు, రోగులకు సరైన సౌకర్యాలు కల్పించాలంటూ సీపీఎం నెల్లూరు రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి వైద్యం నిమిత్తం కడు నిరుపేదలు ప్రభుత్వ వైద్యశాలకు వేలాదిమంది వైద్యం కోసం వస్తారని, అలాంటి వారికి సరైన సౌకర్యాలు లేకపోతే వారు ఎక్కడికి పోగలరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రచారాలు ప్రచారాలకే పరిమితమైయ్యాయని జీజీహెచ్‌లో చూస్తే ఎక్కడ కూడా సరైన వైద్యం, కనీస మౌళిక వసతులు కూడా కరువయ్యాయని మండిపడ్డారు. ఎమ్ఎన్ఓ, ఎఫ్ఎన్ఓలు తక్కువ సంఖ్యలో ఉన్నందువలన రోగులకు సరైన సేవలు అందడం లేదని, వారి సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల మందులను జీజీహెచ్‌లో అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అన్ని రకాల రక్త పరీక్షలను ఇక్కడ ఏర్పాటు చేయాలన్నారు. సూపర్ స్పెషాలిటీ వైద్యం అందిస్తున్నామని చెపుతున్న, కార్పొరేట్ వైద్యం అందిస్తున్నామని ఒక పక్క జీజీహెచ్ అభివృద్ధి కమిటీ సభ్యులు చెపుతున్న మాటలు మాటలకే పరిమితమైయ్యాయని మాదాల ఆరోపించారు. అలాగే శానిటేషన్ సెక్యూరిటీ సిబ్బందికి జీతాల బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించిన పక్షంలో పెద్దఎత్తున ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. అనంతరం జీజీహెచ్ సూపరింటెండెంట్‌కి వినతిపత్రం అందించారు. ఈ ధర్నాలో సీపీఎం కార్యదర్శి, వర్గ సభ్యులు కిన్నెర. కుమార్, కొండా. ప్రసాద్, దేవతాకి. సంపత్‌కుమార్, వీర్ల. శ్రీనివాసులు, ఎం. సుధాకర్, ఎస్‌కె. ఖాలేషా, నల్లగొండల. రమణయ్య, నరసయ్య, వెంకీ, ఖలీల్, డి. శ్రీనివాసులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**మనుబోలు, మార్చి25, ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ది సంక్షేమమే మాప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింట్ ఫుడ్‌ప్రాసెసింగ్ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి తెలిపారు. మండలంలోని గురివిందపూడి గ్రామానికి శనివారం సాయంత్రం గడప, గడపకి కార్యక్రమానికి విచ్చేశారు. ఈసందర్భంగ ఆయన సచివాలయం, ఆర్.బి.కె, వై.ఎస్.ఆర్ క్లినిక్‌లకు శంకుస్థాపనచేసి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన నాలుగేళ్ళు పూర్తయిన సందర్భంగ గ్రామాలలో పర్యటిస్తు ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నామని తెలిపారు. అలాగే రాష్ట్ర బడ్జెట్‌ను ప్రజల అవసరాలకు అనుగుణంగ పెంచుతున్నాట్లు తెలిపారు. ఈనాలుగు సంవత్సరాలలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలు చేశామని చెప్పారు. వై.ఎస్.ఆర్ చేయూత, వై.ఎస్.ఆర్ రైతు బరోస ఆసర, నేతన్ననేస్తం, కాపునేస్తం, ఇ.బి.సి, చేదోడు, అమ్మవడిలాంటి అనేక పదకాలు తమ ప్రభుత్వహయాంలో పురుడుపోసుకున్నాయని గోవర్దన్‌రెడ్డి తెలిపారు. దేశ చరిత్రలో ఎక్కడా ఇలాంటి పదకాలు అమలుకాలేదని గోవర్దన్‌రెడ్డి చెప్పుకొచ్చారు. ఎం.ఎల్.సి ఎన్నికల్లో గెలవగానే తెలుగుదేశం నాయకులు చంద్రబాబునాయుడు కోతికి కొబ్బరిచిప్ప దొరికిన చందాగ హడావుడి చేస్తున్నారని గోవర్దనరెడ్డి విమర్శించారు. ప్రాధాన్యతా ఓట్లువల్ల వరిగేది ఏమీలేదని అన్నారు. మొన్న కురిసిన వర్షంవల్ల రైతాంగం నష్టపోతే రాద్ధాంతం చేయాలని టి.డి.పినాయకులు బ్రమపడ్డారని రైతులు సంతోషంగవుంటే తెలుగుదేశం నాయకులకు నచ్చదని ఇపుడు రైతులు పండించిన ధాన్యానికి మంచి గిట్టుబాటుధర లబిస్తుందని ఇది శుభపరిణామన్నారు. ముందుగ కాకాణి గోవర్దన్‌రెడ్డికి అపూర్వస్వాగతం లభించింది. ఆగ్రామ వై.సి.పి నేతలు మన్నిమాల సుధీర్‌రెడ్డి, ఆయన సతీమణి, మరియు సర్పంచ్ సమత, వై.సి.పినేతలు మన్నెమాల శ్రీహరిరెడ్డి, మన్నెమాల వసంతకుమార్‌రెడ్డి, గజమాలతో సత్కరించారు. గ్రామ శివార్లలోవున్న ఓసూరమ్మ గ్రామదేవతకు పూజలు చేసుకొని గడప, గడపకు ప్రభుత్వం కార్యక్రమానికి మంత్రి శ్రీకారంచుట్టారు. ఈకార్యక్రమంలో ఎం.పి.పి గుండాల వజ్రమ్మ, జట్.పి.టి.సి చిట్టమూరు అనితమ్మ, తహసిల్‌దార్ సుధీర్, ఎం.పి.డి.ఒ జి వెంకటేశ్వర్లు, పంచాయతిరాజ్ డి.ఇ సూర్యచంద్రశేఖర్, పార్టీనేతలు చిట్టమూరు అజయ్‌కుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ వి హరిగోపాల్‌రెడ్డి, కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, నారపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి, ఏడెం మల్లికార్జునరెడ్డి, కసిరెడ్డి దనుంజయరెడ్డి, వ్యవసాయ డైరెక్టర్ చెందులూరి శ్రీనివాసులు, నెట్‌క్యాప్ డైరెక్టర్ దాసరి భాస్కర్‌గౌడ్, సర్పంచ్‌లు బందెల వేణుగోపాల్, చముడుగుంట ఏడుకొండలు, ఇ.ఒ.పి.ఆర్.డి పుట్టా వెంకటరమణయ్య, ఎ.పి.ఎం వనజాక్షి, పంచాయతి కార్యదర్శి అనిత, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న నిర్ణయమే పార్టీ శ్రేణులకు శిరోధార్యం



**వింజమూరు, మార్చి25ప్రభాతవార్త:** వైఎస్ఆర్‌సిపి వ్యవస్థాపకులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్ణయమే ఉదయగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు శిరోధార్యంగా భావిస్తామని వైఎస్ఆ ర్‌సిపి తాజా, మాజీ కన్వీనర్లు రేవనూరు శ్రీనివాసులురెడ్డి, మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డిలు స్పష్టం చేశారు. శనివారం స్థానిక బంగ్లాసెంటర్‌లోని ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ వైఎస్ఆర్‌సిపి స్థాపించినప్పటి నుండి తాము ఎల్లప్పుడూ పార్టీకి విధేయులుగా ఉన్నా మన్నారు. తమకు వ్యక్తిగత ప్రయోజనాలకన్నా నమ్ముకున్న పార్టీ లక్ష్యాలు, ఆశయాలు ముఖ్యమన్నారు. వైఎస్ఆర్‌సిపి పెద్దల సూచనలు, సలహాలను తుచ తప్పకుండా ఆచరించడమే తమ ముందున్న కర్తవ్యమ న్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ ప్రభావంతో ఒక ఎమ్మెల్సీ స్థానా న్ని కోల్పోయిన నేపథ్యంలో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డాడని భావించి మేకపాటిచంద్రశేఖర్‌రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేసిన నేపథ్యంలో తాము పార్టీలోనే కొనసాగుతామని , పార్టీ ఉదయగిరి బరిలో వైఎస్ఆర్‌సిపి రథసారధిగా ఎవరిని నియమిస్తే వారికి అనుగుణంగా పార్టీ బలోపేతానికి తాము ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీకి వెన్నుపోటు పొడిచినవారు చరిత్ర హీనులుగా నిలిచిపోతారన్నారు. పార్టీ పెద్దల నిర్ణయమే తమ నిర్ణయమని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ జూపల్లిరాజారావ్, సర్పంచ్ నల్లగొండ్ల సృజన, నాయకులు కొండపల్లి రమేష్, అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, బండి కృష్ణారెడ్డి, మండాది గోవిందరెడ్డి, అంకినపల్లి నర్సింహారెడ్డి , బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, లెక్కల సుధాకర్‌రెడ్డి, వంగాల శ్రీనివాసులురెడ్డి, ఆనంగి శ్రీనివాసులు, ఎస్.బాలయ్య, ఎ.సురేష్, పెద్దన్న, మద్దూరు బాలకృష్ణారెడ్డి,గురవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితులకు కాకర్ల ఆర్థికసాయం



**వింజమూరు,మార్చి25ప్రభాతవార్త:** వింజమూరు మండలం గుండెమడకల గ్రామ పరిధిలో పలు రకాల అనారోగ్యాలతో బాధపడుతున్న బాధితులకు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్ ఆర్థికసా యమందించారు. గ్రామానికి చెందిన గాలి వెంకటనరసయ్య అంగవైకల్యంతో బాధపడుతూ ఆర్థికంగా చితికి పోయిన నరసయ్యకు 10వేల రూపాయలు ఆర్థికసాయమందించారు. థైరాయిడ్ సమస్యతో బాధపడుతున్న ఆనాటి కొండమ్మకు 10వేల రూపాయలను అందజేశారు. అంగవైకల్యంతో బాధపడుతున్న కుంకు తిరు పాలుకు 10వేల రూపాయలు , బ్రెయిన్‌స్ట్రోక్‌తో బాధపడుతున్న కార్లపూడి వసంతనాయుడుకు 10వేల రూ పాయలు , బిసికాలనీకి చెందిన అంధుడు బత్తల పవన్‌కు 10వేలు, అభిరాంకు 10వేలు , వేమూరు లక్ష్మికి 10వేలు, కిడ్నీ సమస్యతో బాధపడుతున్న బత్తల సంజీవయ్యకు 5వేల రూపాయలు ఆర్థికసాయమందించి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. ట్రస్ట్ ద్వారా మరింత సహాయ సహకారాలను అందిస్తానన్నారు. ఈకార్యక్రమంలో గుండెమడకల మాజీ సర్పంచ్ బుర్రాల శ్రీనివాసులు, నాయకులు గాలి నరసపనాయుడు, గాలి రామ్మోహన్‌నాయుడు, డిసిపల్లి టొబాకో సంఘం అధ్యక్షుడు దారపనేని సుబ్బానాయుడు, నాయకులు ఉదయ్‌భాస్కర్‌రెడ్డి , కర్నం సింహాద్రినాయుడు, చెరుకూరు చంద్రమౌళి, చెరుకూరు వెంకయ్యానాయుడు ,ఆనాటి కొండలరావ్ , గ్రామస్తులు పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై సమీక్షా సమావేశం

**అనంతసాగరం,మార్చి25ప్రభాతవార్త:** మండలంలోని ఎంపిడిఒ కార్యాలయంలో శనివారం అనంతసాగరం 1,2 సచివాలయాల పరిధిలోని వాలంటీర్స్‌కు మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మండలాధ్యక్షురాలు సంపూర్ణమ్మ మాట్లాడుతూ అతి త్వరలో ఎమ్మెల్యే నిర్వహించే గడపగడప కు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తారని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారం రోజులలోపు అధికారులతో మాట్లాడి పరిష్కరించాలన్నారు. రెండవ సచివాలయ పరిధిలోని రెవెన్యూ సమస్యలను తక్షణమే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని డిప్యూటీ తహసిల్దార్ ప్రదీప్ తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న వ్యక్తిగత సమస్యలతో పాటు తాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. గ్రామీణ నీటి సరఫరా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుదర్శన్‌బాబుకోరారు. పిఎం కిసాన్ కి సంబంధించి ఏదైనా సమస్యలుంటే వెంటనే అగ్రికల్చర్ అసిస్టెంట్ దృష్టికి తెచ్చి పరిష్కరిస్తే వారికి నిధులు జమవుతాయని వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ హారత్ ఎన్‌రోల్‌మెంట్‌ను , ఎస్‌డిజి సర్వేను మూడురోజుల లోపు పూర్తిచేయాలని ఎంపిడిఒ తెలిపారు.

## నేడు రాపూరులో యంఎల్‌సి మేరిగ మురళీధర్‌కు ఘన సన్మానం

**రాపూరు,మార్చి25ప్రభాతవార్త:** ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల యంఎల్‌సి మేరిగ మురళీధర్‌కు ఆదివారం రాపూరులో ఘనంగా సన్మానం నిర్వహించనున్నారు. తన సొంత ఊరు రాపూరుకు తొలిసారిగా యంఎల్‌సి హోదాలో వస్తున్న మేరిగ మురళీధర్‌ను ఘనంగాసత్కరించేందుకు వైసిపి శ్రేణులు బారీ ఏర్పాట్లు చేస్తున్నారు. వైసిపి సీనియర్ నాయకులు మాజీ ఏయంసీ ఛైర్మన్ పాపకన్నుమధుసూధన్ రెడ్డి, బత్తిన పట్టాభి రామి రెడ్డి, రాపూరు మండల జెసిఎస్ కన్వినర్ దందోలు నారాయణ రెడ్డిల ఆధ్వర్యంలోఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. సాయంత్రం 4 గంటలకు సి.వి.కె. ప్రభుత్వ జూనియర్ కలాశాలశాల ప్రాంగణంలో ఈ సన్మాన సభ నిర్వహించనుండగా అంతకు ముందు రాపూరులోని కోయ్యల మిల్లు నుండి కళాశాల వరకుభారీ ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తిరుపతి జిల్లా వైసిపి పార్టీ అధ్యక్షుడు,రాష్ట కమ్యూనిటీ డెవలప్ మెంటు బోర్డు ఛైర్మన్,వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి హాజరు కానున్నారు.

## మందుబాబులపై కొరడా జులిపిస్తున్న పోలీసులు



**నెల్లూరు క్రైమ్,మార్చి25,ప్రభాతవార్త:** నగరంలో తాగి ద్విచక్ర వాహనాలు నడుపుతున్న మందుబాబులపై జిల్లా ఎస్పీ విజయరావు ఆదేశాల మేరకు ట్రాఫిక్ డిఎస్పీ సుభాన్‌భాషా ఆధ్వర్యంలో ఆత్మకూరు బస్టాండ్ వద్ద శనివారం సాయంత్రం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసి వాహనాలను స్టేషన్‌కి తరలించారు.అలాగే లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే వారిని,ట్రిపుల్ డ్రైవింగ్ నడుపుతున్న వారిపైకేసులు నమోదు చేశారు.ఈ కార్యక్రమలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగరాజు,సిబ్బంది గోపి,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బావిలో వ్యక్తి మృతదేహం గుర్తింపు



**కావలిరూరల్ మార్చి 25 ప్రభాతవార్త:** కావలి పట్టణం మునునూరు జాతీయ రహదారి సమీపంలోని వ్యవసాయ బావిలో శనివారం మందా ఎర్రయ్య(48) మృతదేహాన్ని కుటుంబసభ్యులు గుర్తించి కావలి రూరల్ పోలీసుకుల సమాచారం అందచేశారు. రూరల్ పోలీసుల వివరాల మేరకు మునునూరు అరుంధతీ యవాడకు చెందిన మందా ఎర్రయ్య మతిస్థిమితం కోల్పోవడంతో నెల్లూరులో చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలో ఈనెల 22వ తేదీ ఉదయం ఇంటినుండి బయటకు వెళ్లిన ఎర్రయ్య తిరిగిరాకపోవడంతో అతని కోసం కుటుంబసభ్యులు అప్పటినుండి వెతుకులాడుతున్నారు. ఈ క్రమంలో జాతీయరహదారి సమీపంలోని వ్యవసాయ బావిలో కుటుంబసభ్యులు బావిలో చూడగా నీటిపై వ్యక్తి మృతదేహం తేలుతుండగా ఎర్రయ్యగా గుర్తించిన కుటుంబసభ్యులకు పోలీసులకు సమాచారం అందించారు. రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమర్టం నిమిత్తం కావలి ఏరియావైద్యశాలకు తరలించారు. మృతునికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉండగా పెద్దకుమారుడు శ్రీనివాసులు ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ తిరుమలరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 25 నుంచి సోషల్ ఆడిట్

**వలేటివారిపాలెం మార్చి 25, ప్రభాతవార్త:**వలేటివారిపాలెం మండలంలో ఉపాధి పథకం కింద చేపట్టిన వివిధ పనులు నిర్వహణాతీరుతెన్నులను క్షేత్రస్థాయిలో ఆడిట్ చేయనున్నట్లు ఏపీవో బాషా తెలిపారు. ఈ నెల 25 నుంచి 30వరకు ఆయా గ్రామ సచివాలయాలలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## వేపినాపిలో సెక్టార్‌లో ఘనంగా పోషణ్ ఫక్వాడా

**వేపినాపి(రాపూరు), మార్చి25ప్రభాతవార్త:**రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని వేపినాపి సెక్టార్‌లోని గిలకపాడు 1, గిలకపాడు 2 అంగన్ వాడీ కేంద్రాలలోశనివారం పోషణ్ ఫక్వాడా కార్యక్రమం సూపర్‌వైజర్ వై.శారదా దేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సూపర్‌వైజర్‌శారదా దేవి మాట్లాడుతూ గర్భవతులు చిరు ఆహార దాన్యాలను తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా వుండవచ్చాన్నారు. వీటితో పాటు అంగన్‌వాడీకేంద్రాలలో పంపిణీ చేసే వైఎస్ఆర్ పోషణ కిట్టు తీసుకోని అందులోని ఆహార పధార్థాలను తీసుకోవడం ద్వారా పోషకవిలువలు పెంపొందించుకోవచ్చని తెలిపారు. బలవర్ధకమైన ఆహారం ద్వారా బిడ్డలు ఆరోగ్యంగా వుంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఎస్.కవిత, టి. అంకమ్మ, అశావర్కర్ బుజ్జమ్మ, ఆరోగ్య కార్యకర్త మంజుల,అంగన్‌వాడీకేంద్రం పరిధిలోని బాలింతలు, గర్భవతులు వున్నారు.

## జాతియ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు గజ్జల శ్రావణ్



**రాపూరు,మార్చి25ప్రభాతవార్త:** రాపూరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి గజ్జల శ్రావణ్ జాతియ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకుఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పోతురాజు రమేష్ శనివారం తెలిపారు. సబ్ జూనియర్ విభాగంలో జనవరినెలలో రాష్ట స్థాయి పోటీలు కృష్ణా జిల్లా గండవరంలో జరగగా అందులో శ్రావణ్ తన నైపుణ్యాన్ని ప్రదర్శించి నెల్లూరు జట్టు విజయానికి కృషి చేశాడన్నారు. ఈ జాతియ స్థాయి పోటిలు హ్యాండ్ బాల్ ఫెడరేషన్ అఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఈ నెల27వ తేది నుండి 30వ తేది వరకు అస్సాం రాష్టంలోని గోహతిలో జరుగుతాయిని తెలిపారు. జాతియ స్థాయి పోటీలకు ఎంపికైనవిద్యార్థిని పాఠశాల ప్రదానోపాధ్యాయుడు, ఇతర ఉపాధ్యాయులు ,సహచర విద్యార్థులు అభినందించారు.

## బాలామృతం మంచి బలవర్ధకమైన పోషకాహారం

**నవాబుపేట(రాపూరు), మార్చి25ప్రబాతవార్త:** అంగన్‌వాడీ కేంద్రాలలో అందజేసే బాలామృతం మంచి బలవర్ధకమైన పోష్టికాహారమని రాపూరు సెక్టార్ 1 సూపర్‌వైజర్ ధనమ్మ తెలిపారు. పోషణ్ ఫక్వాడా కార్యక్రమంలో బాగంగా శనివారం రాపూరు పంచాయితీ పరిధిలోని నవాబుపేట ఎస్‌సి కాలనీ,ఇందిరా కాలనీ, నవాబు పేట గ్రామాలలోని అంగన్‌వాడీ కేంద్రాలలో ఆమె గర్భవతులకు,బాలింతలకు పోష్టికాహారం పైఅవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు మంచి పోషకాహారం తీసుకోవడం ద్వారాఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనివ్వవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె చిన్నారులకు 7వ నెల నుండి 3 సంవత్సరాలపిల్లలకు ఇచ్చే ఆహారంపై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని బాలింతలు,గర్భవతులు, పిల్లల తల్లులు, అంగన్‌వాడీ కార్యకర్తలు సుభాషిణి, ఆదిలక్ష్మి, ఉమా తదితరులున్నారు.

## కోనలో వైభవంగా నృసింహుని కళ్యాణోత్సవం

**పెంచలకోన(రాపూరు), మార్చి25ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణం శనివారం వైభంగా నిర్వహించారు. ఇందులో బాగంగా తెల్లవారుజామున 4 గంటలకు స్వామి వారి మూలమూర్తికి ప్రత్యేకంగా అభిషేకం నిర్వహించారు. అనంతరంస్వామి వారికి పూలాంగి సేవ నిర్వహించారు. ఉదయం 9.30 గంటలకు స్వామి వారి కళ్యాణమండపంలో స్వామి వారికి ఉభయ దేవేరులతో వేదమంత్రాలతో,భాజాభజంత్రీల మేళాల మద్య వేదపండితులు స్వామి,అమ్మవార్ల కళ్యాణం శాస్త్రోక్తంగానిర్వహించారు. సాయంత్రం స్వామి అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. అనంతరం స్వామి వారికిఊంజల్ సేవ,సహస్ర దీపాలంకరణ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని,స్వామి,అమ్మ వార్లను దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన,బోజన,వసతి ఏర్పాట్లను ఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి, సిబ్బంది లక్ష్మీనారయణ,సారధీ తదితరులు పర్యవేక్షించారు.

## చిరుధాన్యాల ద్వారా బలవర్ధకమైన ఆహారం

**పెనుబర్తి(రాపూరు), మార్చి25ప్రభాతవార్త:** ప్రతి గర్భవతి, బాలింత,పిల్లల తల్లులు చిరుధాన్యాలను ఆహారపధార్థలుగా తీసుకోవడం ద్వారా వారికి బలవర్ధకమైనఆహారం లబిస్తుందని రాపూరు ఎసిడిపిఓ కె. ఉమామహేశ్వరీ తెలిపారు. పోషణ్ ఫక్వాడా కార్యక్రమంలో భాగంగా శనివారంరాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని గోనుపల్లి సెక్టార్‌లో వున్న పెనుబర్తి అంగన్‌వాడీ కేంద్రాలలో సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మీఆధ్వర్యంలో ఫోషణ్ ఫక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సూపర్‌వైజర్ తల్లులు,గర్భవతులు బలవర్ధకమైనఆహారం తీసుకోవడం ద్వారా చేకూరే లాభాలను వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో పంపిణీ చేసే బాలామృతం తీసుకోవడంద్వారా పోషక విలువలు పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది,గర్భవతులు,బాలింతలు వున్నారు.

## సరస్వతీ శిశుమందిర్‌లో సైన్స్ ఎగ్జిబిషన్



**బుచ్చి మార్చి 25 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం కాశీపాళెంలో శ్రీసరస్వతీ శిశుమందిర్ ఇంగ్లీషు మీడియం స్కూల్ నందు సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఇటువంటి స్కూల్స్ మన రాష్ట్రంలో 144 స్కూల్స్ ఉన్నాయని మన జిల్లాలో మూడు స్కూల్స్ ఉన్నాయని తెలిపారు.ఈ పాఠశాలలు సేవాభావంతో పనిచేస్తాయని తెలిపారు.ఇటువంటి పాఠశాలలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అనా న్నరు.ఈ సందర్భంగా ఆమె విద్యార్థులు చేసిన ప్రయోగాలను పరిశీలించి విద్యార్థులను మెచ్చుకున్నారు.ఈకార్యక్రమంలో కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి,జిల్లా ఎర్ఎస్ఎస్ సంఘచాలక్ బాలు సుబ్బారావు, బుచ్చి కండ్ ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ కేతిరాజు కేశవయ్య, బిజెపి మండలాధ్యక్షులు గండి రఘురామయ్య, జిల్లా బిజెపి కార్యదర్శి కాసా శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు, కమీటి సభ్యులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గోళ్ల అమరజ్యోతి కుమారుడిని పరామర్శించిన మాలేపాటి



**కావలి మార్చి25 ప్రభాతవార్త:** కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ మహిళావిభాగం ఉపా ధ్యక్షురాలు గోళ్ల అమరజ్యోతి కుమారుడు ఇరు వైనాలుగు గంటల కడుపునొప్పితో బాధ పడు తూ కావలి ఏరియా వైద్యశాలలో శస్త్రచికిత్స చేయించుకున్నందున విషయం తెలుసు కున్న తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బా నాయుడు శనివారం వైద్యశాలకు వెళ్లి అతనిని పరామర్శించి వారి యోగక్షేమాలను తెలుసుకో వడం జరిగింది. అనంతరం అక్కడే చికిత్స పొందుతున్న కావలి పట్టణ మరియు రూరల్ ప్రాంత ప్రజలను కూడా పరామర్శించి వారి యోగక్షేమాలను తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, రాష్ట్ర టియన్‌యస్‌యఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దార్ల శివకుమార్, కావలి నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు పూడిపర్తి మురళి, ముఖ్య నాయకులు జంపాని వంశి, స్వర్ణ మహేష్, గొట్టిపాటి రాము, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

## 29న పోకూరులో ఆధార్ కేంద్రం

**వలేటివారిపాలెం మార్చి 25, ప్రభాతవార్త:** వలేటివారిపాలెం మండలంలో పోకూరులో ఈ నెల 29న ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు ఎంపీడీవో రఫీక్ అహ్మద్ తెలిపారు. ఆధార్‌లో మార్పులు, చేర్పులు, సవరణలు అవసరమైన వారంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## నేడు రెడ్‌క్రాస్ సర్వసభ్య సమావేశం

**నెల్లూరు మార్చి 25, ప్రభాతవార్త-వైద్యం:** రెడ్‌క్రాస్ నెల్లూరు జిల్లా శాఖ అధ్యక్షుడు, జిల్లా మెజిస్ట్రేట్ కేవిఎన్.చక్రధర్‌బాబు ఆధ్వర్యంలో నగరంలోని కేవిఆర్ పెట్రోల్ సమీపంలో ఉన్న కస్తూర్బా కళాక్షేత్రంలో సర్వసభ్య సమావేశం ఆదివారం ఉదయం 10గంటలకు నిర్వహిస్తున్నట్లు శనివారం రెడ్‌క్రాస్ కార్యాలయం నుంచి వెలువడిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెడ్‌క్రాస్ జీవితకాల సభ్యులు, వారికి రెడ్‌క్రాస్ నుంచి జారీచేయబడిన గుర్తింపు కార్డులను (ఒకవేళ కార్డుని కోల్పోయిన, ప్రభుత్వం నుంచి జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డుతో తీసుకుని సమావేశానికి హాజరు కావచ్చని ఆ ప్రకటనలో వెల్లడించారు.

## నష్టపోయిన పంటలను పరిశీలించిన వ్యవసాయశాఖ ఎ.డి.ఎ

**జలదంకి,మార్చి25,ప్రభాతవార్త:** వింజమూరు వ్యవసాయశాఖ ఎ.డి.ఎ రామిరెడ్డి శనివారం మండలంలోని పలు గ్రామలలో నష్టపోయిన పంటలను పరిశీలించారు.ఈసందర్భంగ దాసరిఅగ్రహారం, కృష్ణాపాడు, బ్రాహ్మణక్రాక అదితర గ్రామాలలో పర్యటించి ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నేలరాలిని ధాన్యపు గింజలు,దెబ్బతిన్న ప్రత్తి పైర్లను చూశారు.మండలంలో దాదాపు 12వందలపైచిలుకు ఎకరాల పంటనష్టమైందని తెలిపారు.రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంట నోటికాడకొచ్చేదశలో ఇలా ప్రకృతి ప్రతాపానికి నేలరాలడం,తడవడం వంటివి తమను కోలుకోలేని దెబ్బతీసిందని ఈసందర్భంగ ఎ.డి.ఎకు వివరించారు.ఆదుకోవాలని విజ్ఞప్తిచేశారు.స్పందించిన ఆయన తప్పక సమగ్రనివేదికను పైఅధికారులకు పంపి రైతన్నలను ఆదుకుంటామని బరోసాయిచ్చారు.ఈకార్యక్రమంలోమండల వ్యవసాయాదికారిణి శైలజ.బి.జె.పి మండలాధ్యక్షుడు మారెళ్ళ బ్రహ్మారెడ్డి,రైతులు పాల్గొన్నారు.

## రేబాల హైస్కూల్‌లో సరస్వతీ పూజ



**బుచ్చి మార్చిర 25 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని రేబాల పిఆర్‌జెడ్‌పి హైస్కూల్‌లో సరస్వతీ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా గ్రామ సర్పంచ్ లఘుంతోటి బాగ్యలక్ష్మీ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె పదోతరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలి పారు. ప్రతి ఒక్కరు ర్యాంకులు సాధించాలని కాంక్షించారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫణేంద్ర ఆరుగుంట హరిప్రసాద్‌రెడ్డి, విద్యాకమీటి కో ఆప్టెడ్‌మెంబర్ మస్తానయ్య, కమీటి చైర్మన్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదోతరగతిలో మంచి ఫలితాలు రావాలి



**కోవూరు మార్చి 25 ప్రభాతవార్త:** పదోతరగతి అనేది విద్యార్థి జీవితంలో కీలకమని కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే పలితాలు మీ వెంటే ఉంటాయని జిల్లా ఇన్‌చార్జి సాంఘిక సంక్షేమాధికారి సాధికారిత అధికారి వై.వెంకటయ్య తెలిపారు. కోవూరులోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి సముదాయాన్ని శనివారం సాయింత్రం ఆకసి మ్రకంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన పదోతరగతి విద్యార్థులతో మాట్లాడుతు విద్యార్థులు ఈ దశలో ఎటువంటి ఆందోళన లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరిక్షలకు సిద్దంగా కావాలని అన్నారు. ప్రతి సంక్షేమాధికారి నూరు శాతం ఫలితాల సాధనే ధ్యేయం చొరవ చూపాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ పరీక్షల సమయంలో ప్రతి సంక్షేమాధికారి విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు.ఈకార క్రమంలో సంక్షేమాధికారులు సుప్రజ,పద్మ కార్యలయ పర్యవేక్షకులు దయాకర్ తదితరులున్నారు.

## మాలకొండ ఆదాయం రూ.8.75లక్షలు



**వలేటివారిపాలెం మార్చి 25, ప్రభాతవార్త:** మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారిని శనివారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బొప్పూడి కృష్ణమోహ న్‌తోపాటు పలువురు భక్తులు దర్శించు కున్నారు. ఈ శనివారం సా ్వమివారికి రూ.8,75,421లు మేర ఆదాయం సమకూరింది. ఆలయ ప్రధాన అర్చకులు గౌరీశంకర్, నరసింహా చార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.భక్తుల సందర్శనతో స్వామివారికి అష్టోత్తర పూజల వలన రూ.4,700లు, కుంకుమార్చన పూజల ద్వారా రూ.19,480లు,తలనీలాలు టిక్కెట్లు వలన రూ.31,150లు,వాహనపూజల వలన రూ. 3,040లు, ప్రత్యేకదర్శనం రూ.2,03,800లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.1,060లు,రూముల అద్దెలు రూ.32,670లు,కవర్ల అమ్మకం వలన రూ.5,250లు,అన్నదానం నిమిత్తం రూ.3,70,415లు లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.1,87,740లు,విరాళాలు వలన రూ. 16,116లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించారు. ఆలయ ఏసీ కె.బి శ్రీనివాసరావు భక్తులకు దర్శన ఏర్పాట్లును పర్యవేక్షించారు.

## 108మంది పేదలకు నూతన వస్త్రాలు,భోజన ప్యాకెట్లు వితరణ



**కావలి రూరల్, మార్చి25,ప్రభాతవార్త:** సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో శనివారం కావలి పట్టణం వెంగల రావునగర్‌లో నివాసముంటున్న కొం డూరు వెంకటశ్రీనివాసరావు సతీమణి కొండూరు ప్రభావతి ప్రధమవర్ధంతి సందర్భంగ 108మంది పేదలకు నూతన వస్త్రాలు అందజేసి భోజన ప్యాకెట్లు వితరణ చేయడం జరిగింది. ఈసందర్భంగ దాత కొండూరు వెంకట శ్రీనివాసరావు మాట్లాడారు.తన సతీమ ణి ప్రభావతి జ్ఞాపకార్ధంగ పేదలకు సేవచేయాలనే వుద్దేశ్యంతో అన్నదానంనూతన వస్త్రదానం చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో మాజి కౌన్సిలర్లు గంధం ప్రసన్నాంజనేయులు,కనపర్తి రాజశేఖర్ మాట్లాడారు.దాత శ్రీనివాసరావుఆడంబరాలకుపోయి వృధా ఖర్చులు చేయకుండ పేదలకు సహాయంచేయడం అభినందనీయమన్నారు.దాతకు అభినందనలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో దాత కుమారులు కొండూరు ధీరజ్,దినేష్,సంయుక్త సేవాసంస్థ అధ్యక్షులు గంగపట్ల సురేంద్ర,మద్దాలి అజిత్‌బాబు,షేక్ అబ్దుల్‌రహీమ్,కె.వి రమణయ్య,దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యోగం ఇప్పిస్తానని నిరుద్యోగిని మోసం చేసిన వైనం

**నెల్లూరుక్రైమ్, మార్చి25, ప్రభాతవార్త:**నగరంలోని అర్టీసీ బస్టాండ్‌లో కండక్టర్గా పనిచేస్తున్న మాలకొండయ్యకు కొన్ని రోజుల క్రితం బస్సులో ప్రయాణిస్తున్న బోరిగల్ల నాగేశ్వరరావు అనే వ్యక్తి తనకు పరిచయం అయినట్లు అతని ద్వారా బ్యాంకులో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి తన కొడుకుకు ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మకంతో పలు దపాలుగా అతనికి 30లక్షల రూపాయలు ముట్టచెప్పినట్లుగా అనంతరం రోజులు గడుస్తున్నా కూడా ఉద్యోగం ఇప్పించకపోగా తన డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగినా కూడా ఎటువంటి సమాధానం లేకపోవడంతో శనివారం చినబజార్ పోలీసులను ఆశ్రయించారు.చిన్నబజార్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా చిన్నబజార్ పోలీస్‌సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఎవరి మాటలు విని మోసపోవద్దని జిల్లా ఉన్నతాధికారులు ఎన్నిసార్ల ప్రజలకు అవగాహన కల్పించినా ఏదో ఒక మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని అలాంటి వారి మాటలను విని మోసపోవద్దని తెలిపారు.

## ముగిసిన జర్నలిస్టుల క్రికెట్ టోర్నమెంట్




**నెల్లూరు, మార్చి25 ప్రభాతవార్త-విద్య:** జేశాఫ్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో నిర్వహించిన జర్నలిస్టుల జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు శనివారంతో ముగిసాయి. ఉత్సాహంగా సాగిన ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు ప్రదమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. శనివారం రాత్రి జరిగిన ఈ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా జిల్లా ఎస్పీ విజయరావు పాల్గొని మాట్లాడారు. నిత్యం పని ఒత్తిడిని ఎదుర్కొనే జర్నలిస్టులకు క్రీడా పోటీలను నిర్వహించటం అభినందనీయమన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యంపై అందరూ శ్రద్ధ వహించాలని కోరారు. ప్రతి నిత్యం వ్యాయామం, లేదా క్రీడలను అలవాటు చేసుకోవటం ద్వారా శారీరక రుగ్మతులను దూరం చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం నుడా చైర్మన్, సింహపురి స్పోర్ట్స్ ఫౌండేషన్ అధ్యక్షులు ముక్కాల ద్వారకానాద్ మాట్లాడుతు మూడురోజులపాటు ఉత్సాహంగా ఈ పోటీలను నిర్వహింటచం సంతోషదాయకమన్నారు. రానున్న రోజుల్లో ఇటువంటి మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన కోరారు. అనంతరం విజేతలకు ముఖ్యఅతిధులు టో ఫ్రీలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాగుంట శరత్‌చంద్రారెడ్డి, జేశాఫ్ సభ్యులు నంద కిషోర్, నరేష్, సునీల్, మౌంట్, జిల్లా క్రీడాప్రాధికార సంస్థ చీఫ్‌కోచ్ యతిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులకు వినతి పత్రం అందజేసిన జనసేన నేతలు



**బుచ్చి మార్చి 25 ప్రభాతవార్త** బుచ్చి ఖాదర్‌నగర్‌లో మున్సిపల్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి నేలకొరిగిన ఇళ్ల నిర్వాసితులకు నష్టపరిహారం అందించాలని కోరుతు జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డికి, తహసిల్దారు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతు డిసెంబర్ నెలలో బుచ్చి ఖాదర్‌నగర్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల నేలకొరిగిన ఇంటి బాధితులకు అండగా ఉంటామని హామి ఇచ్చారు. తహసిల్దారు కార్యాలయంలో గంటల కొద్ది వేచి వున్న అధికారులు ఎవ్వరు లేరని అన్నారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో ఇచ్చిన స్పందన లేదని అన్నారు. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోకుండా అజాగ్రత్తగా వ్యవహరించడం వలన వారి కుటుంబం వీధిన పడిందని అన్నారు. కూలి పనులు చేసుకొని జీవించే వారికి మానవతా దృక్పథంతో స్పందించి నష్ట పరిహారం అందించాలని లేని పక్షంలో బాధితుల కోసం జనసేన తరపున న్యాయ పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కిషోర్‌తోపాటు ఖాదర్, షారు, సాయి, ఋషి, ఖాసిప్, ప్రశాంత్, గౌడ్, హేమచంద్రయా దవ్, షాజహాన్, తదితరులు పాల్గొన్నారు.

## సంగంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం



**సంగం మార్చి 24 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని తిరమనతిప్ప అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసిపి మండల నాయకులు కంఠాబత్తిన రఘునాదరెడ్డి, ఎంపిటిసి సభ్యులు వేణు పాల్గొన్నారు. సూపర్‌వైజర్ పద్మావతి ఆద్వర్యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాదరెడ్డి మాట్లాడుతు పోషణ పక్వాడ్ కార్య క్రమం చాలా మంచి కార్యక్రమం అని అన్నారు. సూపర్‌వైజర్ పద్మావతి మాట్లాడుతు చిరుధాన్యాలు వాటి విశిష్ట గురించి గర్బవతులకు, తల్లులకు వివరించారు. ప్రభుత్వంఎంతో మంచి ఆహారం గర్బవతులకు అందిస్తుందని ఆమె తెలిపారు. ఏఫ్రిల్ 3 వరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో 9 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బుచ్చిలో అంగన్‌వాడీ కార్యకర్తల 2కె రన్ ర్యాలీ




**బుచ్చి మార్చి 25 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు పోషన్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా 2కె రన్ ర్యాలీని నిర్వహించారు. సూపర్‌వైజర్లు శంకుతల, ఉమామహేశ్వరీ, సునీత ఆద్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరపాలక పంచాయితీలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, మండలంలోని అంగనవాడీ సెంటర్ల కార్యకర్తలు ఈ ర్యాలీని నిర్వహించారు. ముందుగా ఫుడ్ ఎగ్జిబిషన్ నిర్వహించా రు. సూపర్‌వైజర్లు చిరుధాన్యల యొక్క విశిష్టత గురించి వివరించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు నినాదాలు చేస్తు ర్యాలీని నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి



**కోవూరు, మార్చి25 ప్రభాతవార్త** : కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పడుగుపాడు సహకార సొసైటీ సర్వ సభ్య సమావేశాన్ని ఈ నెల 30వ తేది నిర్వహిస్తున్నామని, ఆ సందర్భంగా ఏర్పాటు చేయనున్న మెగా రక్త దాన శిబిరాన్ని విజయవంతం చేయాలని సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని శాం తినగర్‌లో ఉన్న సొసైటీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలను తమ సొసైటీ ద్వారా చేపడుతున్నామన్నారు. ఇప్పటివరకు తమ సొసైటీ ద్వారా 174 మందికి 10.50 కోట్ల మేర స్వల్పకాలిక రుణా లు అందించడం జరిగిందన్నారు. దీంతో పాటు ఎస్ఏవో పథకం కింద 346 మందికి 3.20 కోట్లు, గృహ రుణాల కింద నలుగురికి 25 లక్షల మేర రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. సొసైటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బ్యాంక్ ద్వారా 175 మందికి బంగారు ఆభరణాలపై 3.50 కోట్ల మేర రుణాలు అందించడం జరిగిందన్నారు. ఇదే ప్రాంగణంలో 250 మెట్రిక్ టన్నుల సామర్థ్యంగల గోదామును 24 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. త్వరలోనే ఈ భవనాన్ని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సొసైటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బ్యాంక్‌లో లాకర్ సదుపాయం కూడా ఉందని రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెల 30వ తేదిన జరిగే మెగా రక్తదాన శిబిరాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా రైతులు, యువత స్వచ్ఛంద సంస్థలు సహకరించాలని సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ఏ. ప్రసాద్, జి. జనార్ధన్, తదితరులు ఉన్నారు.

## వాటర్ కూలర్ వితరణ



ఉదయగిరి మార్చి 25 ప్రభాత వార్త ఉదయగిరి మండలం గండిపాళెం గ్రామానికి చెందిన జిఎంకె ట్రస్టు అధినేత గుంటుపల్లి మాలకొండయ్య చౌదరి మరోసారి తన దాతృత్వాన్ని చాటుకు న్నారు. వేసవికాలంలో దాహార్తి తీర్చుటకు ఉదయగిరి పంచాయి తీ రాజ్ డిఇ ఆఫీస్‌కు వాటర్ కూలర్‌ను ఉచితంగా అందిం చారు. ఈ సందర్భంగా గండిపాళెం పంచాయితీ సెక్రటరీ అమర్‌నాద్, డిఇ కార్యాలయం సిబ్బంది గుంటుపల్లి మాలకొండయ్యకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## అనారోగ్యంతో వి.ఆర్.ఒ మృతి



**బిట్రగుంట, మార్చి25, ప్రభాతవార్త:** బోగోలు మండలం విశ్వనాదరావుపేట బిట్2లో విదులు నిర్వహిస్తున్న దాసరి శ్రీనివాసులు(53) అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందాడని మండల తహసిల్‌దార్ లక్ష్మీనారా యణ తెలిపాడు. వి.ఆర్.ఒ మృతి సమాచారమందుకున్న తహసిల్‌దార్ కావలి రూరల్ మండలం పూల దొరువు గ్రామానికి శనివారం వెళ్ళి వి.ఆర్.ఒ స్వగృహంలో పార్ధివదేహానికి నివాళులర్పించారు .దహనసంస్కారాలకుగాను ప్రభుత్వంనుంచి 25వేల రూపాయల నగదును కుటుంబసభ్యులకు అందజేసి ప్రభుత్వనుంచి రావలసిన బకాయిలు ఇప్పించడంతోపాటు ఆయన కుటుంబానికి అండగ వుంటామని తెలిపి కుటుంబసభ్యులకు తన ప్రగాడసానుబూతిని తెలియజేశాడు. ఆయనవెంట మండల వి.ఆర్.ఒ సంఘ అద్యక్షుడు అళహరి పార్ధసారధి తదితరులు వున్నారు.

సచివాలయంలో విషాదచాయలు... విశ్వనాదరావుపేట బిట్2 సచివాలయంలో పనిచేస్తున్న వి.ఆర్.ఒ శ్రీనివాసులు ఆకాలమృతి పట్ల శనివారం విషాదచాయలు నెలకొన్నాయి. సహవుద్యోగి మృతిచెందడం జీర్ణించుకోలేకపోతున్నామని పంచాయతి కార్యదర్శి ఆర్ చెతన్య ఆవేదన వ్యక్తంచేశాడు. అనంతరం గ్రామసర్పంచ్ గండూరి మంజుల ఆద్వర్యంలో సంతాపసభ నిర్వహించి సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లు అంగన్‌వాడీ కార్యకర్తలు మౌనం పాటించి వారి కుటుంబసభ్యులకు ప్రగాఢసానుబూతిని తెలియజేశారు.

## కౌలు రైతుల ఆత్మహత్య విషయంలో నిబంధనలు సవరించాలి



**బిట్రగుంట, మార్చి25, ప్రభాతవార్త:** కౌలురైతులు అప్పుల బాదతో ఆత్మహత్యలు చేసుకోకుండ నివారించాల్సి భాద్యత ప్రభుత్వంపై వుందని కౌలురైతు సంఘ జిల్లా కార్యదర్శి తుళ్ళూరు గోపాల్ చెప్పాడు. మండలంలోని పాత బిట్రగుంట గ్రామంలో శనివారం పరసు రమణయ్య అనే కౌలురైతు ఆత్మహత్య చేసుకున్న మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్బంగ మాట్లాడుతు అకాల వర్షాలకు షుమారు 11ఎకరాలు సాగుచేసి పంటచేతి కందలేదని బాధతో రమణయ్యఆత్మహత్య చేసుకున్నాడని రైతు ఆత్మహత్య దురదృష్టకరమైనప్పటికి కుటుంబానికి పరిహారం అందించడంలో నిబంధనలు ప్రక్కనపెట్టి ఆదుకోవాలని డిమాండ్‌చేశారు. ఆయన వెంట రైతుసంఘం జిల్లా ఉప్యాక్షుడు రాజగోపాల్. జిల్లా రైతుసంఘం సహాయ కార్యదర్శి రమేష్, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్ళూరు మాల్యాద్రి, మండల సి.ఐ.టియు అధ్యక్షుడు చల్లా నరహరి, ఎం.పి.టి.సి మాధవరెడ్డి, ఎస్.ఎఫ్.ఐ నేతలు పాల్గొన్నారు.

## పోషణపక్వాడ పక్షోత్సవాలు



**బిట్రగుంట, మార్చి25, ప్రభాతవార్త:** విశ్వనాధరావుపేట పంచాయతిలోని సెక్టార్2 రామస్వామిపాళెం ఒకటి అంగన్‌వాడిసెంటర్‌నందు శనివారం పోషణపక్వాడ పక్షోత్సవాలు నిర్వహించారు. ఈసందర్బంగ గ్రామసర్పంఛ్ గండూరు మంజుల హాజరై చిరుదాన్యాల పోషకవిలువలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్తలు ఎ ఆదిలక్ష్మి, పి రమాదేవి, టి తుఫాన్‌రాణి, మహిళా సంరక్షణ కార్యదర్శి డి స్వాతి, ఎ.ఎన్.ఎమ్ సురేఖ, సహాయకులు ఎల్ శారధ, బి విజయమ్మ, పి మేరి ఆశ కార్యకర్తలు గర్బవతులు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్దతులు పాటించాలి



**కోవూరు, మార్చి25 ప్రభాతవార్త** : రైతులు వనయవసాయ శాఖ ఇచ్చే సలహాలు, సూచనలతో పాటు యాజమాన్య పద్దతులు పాటించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత తెలిపారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బలోని రైతుభరోసా కేంద్రంలో నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ ద్వారా మంజూరైన మినుముల మినీ కిట్స్‌ను రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోవూరు మండలానికి సంబంధించి 4 కేజీల చొప్పున 52 కిట్లు రావడం జరిగిందని, వాటిని రైతులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రైతులు ప్రస్తుతం సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని మినీ కిట్లను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీవోఏ మెహర్నిసా, రైతులు ఉన్నారు.

## చిరుధాన్యాల వలన అనేక ఉపయోగాలు



**కోవూరు, మార్చి25 ప్రభాతవార్త** : చిరుధాన్యాల్లో అనేక బలవర్ధకమైన పోషకాలు ఉన్నాయని, వాటిని గర్భవతులు, బాలింతలు తప్పక తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక తెలిపారు. పోషణ్ పక్వాడ కార్యక్రమంలో బాగంగా శుక్రవారం ఇనమడుగు సెక్టార్ పరిధిలో చిరుధాన్యాల గురించి వాటి ప్రాధాన్యత గురించి తల్లులకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తహీనత పోషకాహార లోపం రాకుండా ఉండాలంటే చిరుధాన్యాలతో చేసిన ఆహార పదార్థాలను తీసుకోవడం వలన వారిలో రోగనిరోదక శక్తి పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా చిరుధాన్యాలతో ఫుడ్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులురెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు, అంగన్‌వాడీ కార్యకర్తలు సుజాతమ్మ, టి. అపర్ణ, బి. మనీష, కె. రాజ్యలక్ష్మి, ఆయాలు, తల్లులు ఉన్నారు.

## శ్రీవెంకటేశ్వర కాలేజీలో ఉద్యోగాల నియామకం



**కొడవలూరు మార్చి 24 ప్రభాతవార్త:** శ్రీవెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో కొడవలూరు మండలం, నార్తురాజుపాలెంలోని శ్రీవెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల నందు శనివారం నెల్లూరు వారి " మైగో కన్సల్టింగ్" ఫైనల్ ఇయర్ బి.టెక్, సి.ఎస్.సి, మరియు ఇ.సి.ఇ విద్యార్థులకు ఇటర్వ్యూలు ఉద్యోగనియామక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్లోబల్ డైరెక్టర్ ఆఫ్ హ్యూమన్ రీసోర్సెస్ అధికారి కొమ్మన కావ్య, హెచ్ఆర్ మేనేజర్ రితీష్‌నాయర్ ఆధ్యర్యంలో మొదటి రాత పరిక్ష, గ్రూప్ డిస్కర్షన్ మరియు ఫేస్ టు ఫేస్ ఇంటర్వ్యూలను నిర్వహించారని కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కుమార్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ చైర్మన్ డాక్టర్ పెనుబల్లి బాబునాయుడు, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ పి. కృష్ణచైతన్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన సాంకేతికతలపై యువత దృష్టి సారించాలి




**కోవూరు, మార్చి25 ప్రభాతవార్త** : ఇంజనీరింగ్ విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన సాంకేతికతలపై దృష్టి కేంద్రీకరించి డిజిటల్ యుగంలో అభివృద్ధి పథంలో పయనింపజేసేలా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని జిల్లా ఉపాధి అభివృద్ధి అధికారి ఏ. సురేష్‌కుమార్ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం కళాశాల 15వ వార్షికోత్సవ సంబరాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు ఆత్మ విశ్వాసాన్ని పెంపొదించుకుని సానుకూల దృక్పదాన్ని తమ శక్తి సామర్థ్యాలపై నమ్మకాన్ని మరింత పెంచుకోవాలన్నారు. ముఖ్యంగా విద్యార్థుల డీఎన్ఏలోనే పోటీతత్వం ఉందని, తమ నూతన సాంకేతికత ఆవిష్కరణ ద్వారా సామాజిక అభివృద్ధిలో వారు భాగస్వాములు కావాలన్నారు. కావాలి విశ్వోదయ విద్యాసంస్థల అదినేత డి. వినయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత విలువలతో చక్కని క్రమశిక్షణతో వ్యక్తిత్వ నిర్మాణం దిశగా అడుగులు వేయాలన్నారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. సీరియన్ స్టీల్ సంస్థ డైరెక్టర్ కె. శ్రీహర్ష మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పటికప్పుడు నూతన సాంకేతిక ఆవిష్కరణల పట్ల అవగాహన పెంపొందించుకోవాలన్నారు. సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకుంటేనే ఐటీ రంగంలో, కోర్ ఇంజనీరింగ్ రంగంలో చక్కని అవకావాలు లభిస్తాయన్నారు. కళాశాల కార్యదర్శి ఎన్. సుదాకర్‌రెడ్డి తమ విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలు, సృజనాత్మక, ఆవిష్కరణాత్మక ఆలోచనలు పెంపొం దించడానికి అవసరమైన మేర మౌలిక వసతులను తమ కళాశాలలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. విద్యార్థులు పరస్పర అవగాహనతో, సహకారంతో సమాచార విజ్ఞాన మారినపడితో నూతన సాంకేతికతను మరింత అభివృద్ధి చేయాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్, డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావులు పలు సూచనలు చేసి కళాశాల సావనీర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపతులు ఉన్నారు.

## ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు




**గంగవరం(కోవూరు,) మార్చి25 ప్రభాతవార్త** : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి కళాశాలలో శనివారం జిస్ట్ వైభవ్-2కె23లో కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన సంగీత నృత్య రూపకాలు సభను ఎంతగానో అలరిపజేశాయి. ఈ సందర్భంగా కళాశాలలో మంచి ప్రతి భ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు కూడా ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం అందజేశారు. ఇంజనీరింగ్ విద్యార్థినీ, విద్యార్థులు పోటీలు పడి చేసిన ఈ నృత్య రూపకాలు సభను అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి ఎన్. సుదాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్, డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు, వై. విజయశంకర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, విభాగాధిపతులు, అద్యాపకులు ఉన్నారు.

## ఉదయగిరిలో మేకపాటి దిష్టి బొమ్మ దహనం

**ఉదయగిరి మార్చి 25 ప్రభాతవార్త** నియోజకవర్గంలోని శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖ ర్‌రెడ్డి సస్పెండ్ అయిన తరువాత రాజకీయ సమీకరణలు అతివేగంగా మారుతున్నాయి. శనివారం ఉద యగిరి బస్టాండ్ సెంటర్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులుచేజర్ల సుబ్బారెడ్డి జడ్పిటిసి సభ్యులు మోడీ రామాంజనేయులతో కలిసి మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా చేజర్ల సు బ్బారెడ్డి మాట్లాడుతు గత మూడు సంవత్సరాల నుండి అధిష్టానానికి చంద్రశేఖర్‌రెడ్డి గురించి ఎన్నోసార్లు అతని ప్రవర్తన అతని తీరు గురించి విన్నవించుకున్నానని కాని వేచి చూసే దోరణిలో ఉన్న పార్టీ అధినా యకత్వం నేడు అతని స్వరూపం తెలుసుకొని సస్పెండ్ చేసిందని తెలిపారు. నియోజకవర్గంలోని 8 మండలాలలోని ప్రజలు పార్టీ తీసుకున్న నిర్ణయంతో ఎంతో సంతోషంగా బాణా సంచిని కాలుస్తు స్వీట్లు పంచుకు న్నారని ఆయన తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీకి ఎమ్మెల్యే కోట ఎంఎల్‌సి ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్ధికి అనుకూలంగా ఓటు వేసి ఉదయగిరి నియోజకవర్గ ప్రజలను పార్టీ శ్రేణులను చంద్రశేఖర్‌రెడ్డి నిలువునా ముంచారని అన్నారు. చంద్రశేకర్‌రెడ్డి వైసిపి పార్టీకి తీరని ద్రోహం చేశారని ఇలాంటి వారిని పార్టీ నుండే కాకుండా ఎమ్మెల్యే పదవి నుండి కూడా అనర్హత వేటు వేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఒక్క వ్యక్తి వల్ల పార్టీకి ఎలాంటి నష్టం లేదని వైసిపి కార్యకర్తలు నాయకులు జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం మీద, ఆయన అధినాయకత్వం మీద పూర్తి నమ్మకంతోఉన్నారని ఇలాంటి ముసుగు ఉన్న తోడేళ్ళు పార్టీని ఎమి చేయలేరని తెలిపారు. చంద్రశేఖర్‌రెడ్డి ఉదయగిరిలో అడుగుపెడుతు వైసిపి కార్యకర్తలు రాళ్లతో దాడి చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. నియోజకవర్గంలో మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి శకం ముగిసిందని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, అబ్రహాం, రియాజ్, సోమిరెడ్డి, రాజా, ము ట్టుకుందు వెంకటరెడ్డి, గుడినరవ శ్రీను, పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలలో ఇచ్చే పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



**ఉదయగిరి మార్చి 24 ప్రభాతవార్త** ఉదయగిరిలోని షాదిమంజిల్ భవనంలో ప్రాజక్టు స్థాయి పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈఈ సందర్భంగా సిడిపిఒ పచ్చవ లావణ్య మాట్లాడుతు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం సాద్యమౌతుందని అది అందిరికి అందేలా చూడాలని పేర్కొన్నారు. కేంద్రాలకు వచ్చే తల్లులు, గర్బిణిలతోపాటు చిన్నారులు సైతం సకాలంలో అన్ని పోషక విలువులు కలిగిన ఆహారాన్ని అందించాలని సూచించారు. ఆరోగ్య కరమైన ఆంధ్రప్రదేశ్‌కోసం కలిసి కట్టుగా పనిచేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో నాలు మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు ఎంపిడిఒ హైజాక్ ప్రవీణ్, వైద్యాధికారి శివకల్పనారెడ్డి, వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహార లోపాలపై అవగాహన



వింజమూరు, మార్చి25ప్రభాతవార్త: అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల్లో పోషకాహార లోపాలపై శనివారం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుజాత ఆధ్వర్యంలో శంఖవరం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల తల్లులకు అవగాహన కల్పించారు. పోషణ్‌పక్వాడ్ పక్షోత్సవాలల్లో భాగంగా శంఖవరంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ముందుగా 0నుండి6సంవత్సరాల చిన్నారులకు బరువు చూసి తల్లులకు పోషక విలువల గురించి తెలిపారు. కేంద్రాలకు వచ్చే చిన్నారులకు కార్యకర్తలు పోషకాహారం అందించాలన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఎల్.శైలజాకుమారి, ఇ.పుష్పలత, సునీత, సుజాత, రాజేశ్వరి, ఎఎన్ఎం కోమల, ఎంఎల్‌హెచ్ఒ అఖిల, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ఫుడ్ ఎగ్జిబిషన్



**బుచ్చి మార్చి 25 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని పూలబావితోట, రామకృ ష్ణానగర్, పాతకాశీపాళెం.పాత బస్టాండ్, అంగన్‌వాడీ కేంద్రాలకు సంబందించి పూలబావితోట అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా ఫుడ్ ఎగ్జిబిషన్ నిర్వహించారు.సూపర్‌వైజర్ శకుంతల ఆద్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సూపర్‌వైజర్ మాట్లాడుతు చిరుదాన్యాల గురించి వాటి ప్రాధాన్యత గురించి తల్లులకు అవగాహన వివరించారు. పోషకాహార లోపం మరియు రక్తహీనతకు గురికాకుండా ఉండాలంటే చిరుధాన్యాలతో చేసిన రక రకాల ఆహార పధార్ధాలు తినాలని ఆమె సూచించారు.చిరుదాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్ధాలు తింటే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని చెప్పారు. అధికమైన పోషకాలు పొందవచ్చునని తద్వారా గుండె జబ్బులు, మదుమేహం, మలబద్దకం,పెద్దప్రేగు క్యాన్సర్ రాకుండా నిరోదించవచ్చునని చెప్పారు.శక్తి స్ధాయిలను పెంచుట కండరాల వ్యవస్ధను బలోపేతం చేయడానికి చిరుధాన్యాలు బాగా ఉపయోగ పడుతాయని తల్లులకు అవగహన కల్పించారు. చిరుధాన్యాలతో,ఫ్రూట్స్‌తో ఫుడ్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అంగన్‌వాడీ సెంటర్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఆమె తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే పదార్ధాలు వృదా చేయవద్దని ఆమె సూచించారు.ఈకార్యక్రమంలో అంగన్ వాడీ కార్యకర్తలు పూలబావితోట సుజన, రామకృష్ణానగర్ కవిత, పాతకాశీపాళెం అనూషా, పాత బస్టాండ్ సుజాత, మహిళా పోలీస్ లక్ష్మి, ఎఎన్ఎం మమోలా, ఆశావర్కర్లు వెంకటరమణమ్మ,శ్రీదేవి,తల్లులు పెద్దఎత్తున పాల్గోన్నారు.

## సోమిరెడ్డి జన్మదినం సందర్భంగా రక్తదానం



**వెంకటాచలం మార్చి 25 ప్రభాతవార్త** మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలు శనివారం వెంకటాచలం టిడిపి కార్యలయంలో మేళా,తాళాలు,నృత్యాలు నడుమ వైభవంగా నిర్వహించారు.సర్వేపల్లి రోడ్డు వద్ద నుంచి ర్యాలీగా టిడిపి కార్యలయానికి సోమిరెడ్డి చేరుకున్నారు.సోమిరెడ్డి,మనవడు,మనమరాలు,రణదేవ్‌రెడ్డి,అమైరారెడ్డితో కలిసి జన్మదిన వేడుకలు నిర్వహించారు.పార్టీ కార్యలయంలో కేక్ సోమిరెడ్డి చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాంక్షాంకులు తెలిపారు.వెంకటాచలంలో మానసిక దివ్యాంగులు కేంద్రములో చిన్నార్లుకు స్వీట్లు, దుస్తులు,పంపిణి చేసి అన్నదానం ఏర్పారు చేసి దివ్యాంగులలో కలిసి సోమిరెడ్డి బోజనం చేశారు. ఎనెల్ సూపర్ స్పెషాలిటి,అసుపత్రి ఆద్వర్యంలో ఉచిత వైద్య శిబరం ఏర్పారు చేశారు.కార్యకర్తలు నిర్వహించిన రక్తదాన శిబరాన్ని సోమిరెడ్డి ప్రారంభించారు.సర్వేపల్లి నియోజకవర్గంలో టిడిపి నాయకులు గజమాలలతో,పుష్ప గుచ్చాలతో శాలువలతో ఘనంగా సన్మానించారు.అనంతరం సోమిరెడ్డి మాట్లడుతూ రాబోయే 2024లో చంద్రబాబునాయడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని యువత పార్టీలో చేరేందుకు ఉత్సహం చూపుతున్నారు.ఎమ్మెల్సి ఎన్నికలో వైసిపికి తగిణ గురుపాఠం చెప్పేరన్నారు.ఈకార్యక్రములో మండల టిడిపి అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్,ఎన్నెల అసుపత్రి డైరక్టర్ కె,నాగేంద్ర ప్రసాద్,రాదాకృష్టనాయడు బోమిన్న సురేంద్ర,మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధిని అందించిన ఎమ్మెల్యే



**కందుకూరు, మార్చి25, ప్రభాతవార్త** ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వెంకటాద్రిపాలెంకు చెందిన ఓ కుటుం బానికి ఆర్థిక సహాయం అందించారు. శనివారం శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి చేతులమీదుగా 20వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది.మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాద్రిపాలెంకు చెందిన జిల్లెలమూడి వరలక్ష్మమ్మకు ముఖ్యమంత్రి సహా యనిధి నుంచి 20వేల రూపాయలు మంజూరయ్యాయి.ఈ మేరకు ఎమ్మెల్యే ఆమెకు చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిన్న అసెంబ్లీ సమావేశంలో ప్రశ్నల సమయంలో ఆంధ్రప్రదేశ్ హోమ్‌గార్డులపరిస్థితిపై సభ దృష్టికి తీసుకుని వెళ్లినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.500మంది హోంగార్డులు తెలంగాణాలో పనిచేస్తున్నారని వారిని ఏపికి మార్చాలని శాసనసభలో స్పీకర్ ద్వారా హోంమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లినట్లు ఎమ్మెల్యే చెప్పారు.ఎన్నో ఏళ్లుగా వెంకటాద్రిపాలెంలో భూసమస్య పరిష్కారం కాకుండా నిలబడిఉందని ఈ సమస్యపై ప్రశ్నోత్తర సమయంలో సభ ద్వారా రెవెన్యూ మంత్రి దృష్టికి తీసుకువెళ్లినట్లు ఎమ్మెల్యే వివరించారు.990ఎకరాల పొలం వందలాదిమంది రైతుల సాగుచేసుకుంటున్నారని దీనిపై ప్రభుత్వం దృష్టి సారించి రైతులకు న్యాయం చేకూర్చాలని విజ్ఞప్తి చేసినట్లు ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలనుకోవడం దుర్మార్గం




**కావలి మార్చి 25 ప్రభాతవార్త** దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్రప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడం దుర్మార్గమంటూ విశ్వహిందూ పరిషత్ నేతలు నిరసన నినాదాల ప్రదర్శన నిర్వ హించారు. ఈ తీర్మానాన్ని నిరసిస్తూ శనివారం కావలి ఆర్డీఓ కార్యాలయ ఆవరణంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్డీఓ శీనానాయక్‌కు వినతిపత్రం అందచేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కావలి జిల్లా కోశాధికారి గుడిపూడి సుబ్బరాయుడు గుప్తా సంఘటన కార్యదర్శి కె సంజీవరెడ్డి, జిల్లా మహిళ ప్రముఖ్ టి పద్మకుమారి, నగర కార్యదర్శి కోటా సురేంద్రరెడ్డి, నగర మహిళా ప్రముఖ్ డి రామకుమారి, భజరంగ్ కావలిజిల్లా సంయోజక్ కోరా నాగరాజ్‌గౌడ్, లక్ష్మణ్ణారాయణ, కోటా తిరుపతమ్మ, పి లక్ష్మిరాజ్యం, ఆర్ విజయలక్ష్మి, అనంత లక్ష్మి, బిజెపి నేతలు వింత రంగారెడ్డి, బెల్లంకొండ మాల్యాద్రి, పరసు వెంకటేశ్వర్లు, అనిత, కామినేని ఉదయలక్ష్మి, తదితరులు పాల్గొని మాట్లాడారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తూ కేంద్రప్రభుత్వానికి పంపించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇటువంటి జిఓలు ఇవ్వడం పట్ల హిందువులందరూ మండి పడుతున్నారన్నారు. ఈ ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని విశ్వహిందూ పరిషత్ నేతలు డిమాండ్ చేశారు.

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్‌క పరీక్షలో సత్తా చాటిన కెఎన్ఆర్ విద్యార్ధిని



నెల్లూరు,మార్చి25 ప్రభాతవార్త-విద్య నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్(ఎన్ఎంఎంఎస్) పరీక్షలో నగరంలోని స్ధానిక కెఎన్ఆర్ నగర పాలక ఉన్నత పాఠశాల విద్యార్ధిని ఎస్.చరణి రాష్ట్రస్ధాయిలో ప్రధమస్ధానాన్ని కైవశం చేసుకుని సత్తా చాటింది. ఈ సందర్భంగా విద్యార్ధినిని జిల్లా విద్యాశాఖ అధికారిణి గంగా భవాని, జిల్లా సమగ్రశిక్ష అడిషనల్ పిఓ సిహెచ్ ఉషారాణిలు అభినందించారు. పాఠశాల విద్యార్ధిని ప్రధమస్ధానంలో నిలిచేందుకు కృసిచేసిన ప్రధానోపాధ్యాయులు విజయప్రకాష్‌ను సైతం వారు అభినందించారు.

## సిమెంట్‌రోడ్లకు 80 లక్షలు మంజూరు చేసిన కాకాణి



**పొదలకూరు మార్చి 25 ప్రభాతవార్త** పొదలకూరు పంచాయితీలోని నాలుగు సచివాలయాల పరిధిలోని సిమెంట్‌రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి 80 లక్షల రూపాయాలు మంజూరు చేయించారు.దీంతో పనులను స్ధానిక ప్రజా ప్రతినిదులు ప్రారంభించారు.గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పర్యటించిన కాకాణి దృష్టికి పలువురు సిమెంట్ రోడ్లు మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఇందులో భాగంగా ఆయన ఒక్కోక్క సచివాలయానికి 20 లక్షల రూపాయాలు వంతున 4 సచివాలయాలకు 80 లక్షల రూపాయాలు మంజూరు చేయించారు.దీంతో పంచాయితీ సర్పంచ్ మల్లిక చిట్టిమ్మ,ఉపసర్పంచ్ వాకాటి శ్రీనివాసులరెడ్డి ఆద్వర్యంలో సిమెంట్ రోడ్లు ప్రారంభించారు.ఒకటోవ సచివాలయం పరిధిలోని ఎంఆర్ఒ ఆఫీస్ ఎదురువీది నుండి తొలుత నిర్మాణం ప్రారంభించారు.4 వ సచివాలయం పరిధిలోని లింగంపల్లి అరుంధీయవాడలో తోకంచిలో సిమెంట్‌రోడ్లు ప్రారంభించారు.మిగిలిన రెండు సచివాలయం పరిధిలో సిమెంట్‌రోడ్లు త్వరలో ప్రారంబిస్తామన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మల్లిక చిట్టిమ్మ,ఉపసర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి లు మాట్లాడుతు సిమెంట్‌రోడ్డు నిర్మాణం పనులను వెంటనే పూర్తి చేసి రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చే ప్రారంభిస్తామని తెలిపారు.మంత్రి కాకాణి అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నారని కొనియాడారు.

## సన్నకారు రైతు ఆవేదన

**గుడ్లూరు,మార్చి25,ప్రభాతవార్త** గుడ్లూరు మండంలోని దారకానిపాడుకు చెందిన గౌడపేరు కోటయ్య నాయుడుపాలెం దగ్గర మణికుమార్‌కు చెందిన 12ఎకరాలు పొలం కౌలుకు తీసుకుని నువ్వుల పంట పండించాడు.ఎకరాకు 10చొప్పున 12ఎకరాలకు 1,20,000పెట్టుబడి పెట్టి పంటను పండించి పంట చేతికి వచ్చే సమయంలో ఏల్లూరి శ్రీను సుమారు 200గొర్రెలను తన పొలంలో మేపి పంట నాశనం చేసి కావాలని ఇబ్బంది పెట్టారు.వారిని ఎందుకు ఇలా చేసారనిఅడిగితే ఎక్కడి నుంచో వచ్చి మా ఊరిలో పంట పండిస్తావా అని బెదిరింపులకు గురిచేశారు.కోటయ్య అనే రైతుఆవేదనతో న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించారు.

## రెడ్‌క్రాస్ సొసైటీ క్యాన్సర్ హాస్పిటల్‌కి విరాళం



**నెల్లూరు అర్బన్,మార్చి25,ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి క్యాన్సర్ హాస్పిటల్ నూతన భవన నిర్మాణానికి 5లక్షలు విరాళాన్ని నెల్లూరు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు యాలమూరి రంగయ్య నాయుడు అందించారు.ఈమేరకు శనివారం సాయంత్రం కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబుని కలిసిరూ.5లక్షల విలువైన చెక్కును యాలమూరి రంగయ్యానాయుడు అందజేశారు.రెడ్‌క్రాస్ సొసైటి క్యాన్సర్ హాస్పిటల్ నూతన భవనలో ఒక గదికి తన తల్లిదండ్రులైన దివంగత యాలమూరి రామచంద్రయ్యానాయుడు,యాలమూరిరమణమ్మ పేర్లను జ్ఞాపకార్ధంగా ముద్రించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో క్యాన్సర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ నాగేశ్వరరావు,సామాజిక కార్యకర్త కె.సురేష్‌కుమార్ రెడ్డి ఉన్నారు.

## మహిళా పక్షపాత ప్రభుత్వంగా జగనన్న ప్రభుత్వం



**కలువాయి మార్చి 25 ప్రభాతవార్త** రాష్ట్రంలో మహిళలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత ను కల్పిస్తు పెద్ద పీట వేస్తు మహిళా పక్షపాత ప్రభుత్వంగా జగనన్న ప్రభుత్వం వ్యవహారిస్తుందని కలువాయి జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వరుసగా మూడోవ సంవత్సరం వైఎస్ఆర్ ఆస్రా ద్వారా మహిళకు నగదు వారి అకౌంట్ల నందు జమ చేసే కార్యక్రమాన్ని శనివారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించగా వెలుగు కార్యాలయం నందు పొదుపు సంఘ సభ్యులు ఎపిఎం స్రవంతి ఆద్వర్యంలో జరిగిన సమావేశం పాల్గోన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ఆస్రా బటన్ నొక్కి విడుదల చేసే కార్యక్రమాని న జడ్‌పిటిసి అనీల్‌కుమార్‌రెడ్డి ఎం పిపి ఆర్ లక్ష్మీదేవి ప్రజాప్రతినిధులతో కలిసి వీక్షించారు. 675 గ్రూప్‌లకు గాను 7వేల 4 వందల 69 మంది సభ్యులకు4 కోట్లా 91 లక్షలు విడుదల చేయడం జరిగిందని ఏపిఎం స్రవంతి తెలిపారు.ఈకార్యక్రమంలో పొదుపు మహిళలు పాల్గోన్నారు.

## వెరుబొట్ల పల్లిలో పచ్చిశనగ కొనుగోలు కేంద్రం ప్రారంభం



**కలువాయి మార్చి 25 ప్రభాతవార్త** మండలంలోని వెరుబొట్ల పల్లి గ్రామంలో ఆర్‌బికె పరిధిలో మార్క్ఫెడ్ ఆద వ్యర్యంలో పచ్చిశనగల కొనుగోలు కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు.ఈకార ్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గోన్న జడ్‌పిడిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతు కలువాయి మండలంలో పచ్చి శనగ వేసిన ప్రతి రైతు ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం ద్వారా జరిగే విధంగా రైతులకు నాణ్యతా ప్రమాణాలకు అణుగుణంగా పచ్చిశనగ సిద్దం చేసుకోవాలని సూచించారు. మార్క్ఫెడ్ బిఎం ఎస్ పవన్‌కుమార్ మాట్లాడుతు ప్రబుత్వం నాణ్యతా ప్రమాణాలకు అణుగుణంగా తేమ శాతం 14 శాతం లోపల క్యారీలు మూడు శాతం ఇతర దుమ్ము దూళి మట్టి పదార్ధాలు ఒక్కశాతం లోపు ఉండాలని పచ్చిశనగ ఒక కి ంటాకి 5335 రూపాయాలు కనీసం మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఆర్‌బికె లో రైతులందరికి అందుబాటులో ఈ అవకాశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈకార్యక్రమంలో ఎంపిపి ఆర్ లక్ష్మీదేవి, వైస్ ఎంపిపి పెంచల నరసారెడ్డి, గ్రామ సర్పంచ్ జి వెంకటరమణమ్మ,మండల ప్రత్యేకాధికారి అనితకుమారి, మండల ఎఇఒ అనిత, గ్రామ విఎఎలు వై చెంచయ్య,బి శివకిషోర్ తదితరులు పాల్గోన్నారు.

## ఆర్మీ ఉద్యోగుల పిల్లలకు "విశ్వసాయి" ఉచిత విద్య

**నెల్లూరు,మార్చి25 ప్రభాతవార్త-విద్య** దేశ రక్షణకోసం భారత ఆర్మీలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, జవాన్లకు తమ వంతు సేవ చేయ్యాలనే ఉద్దేశ్యంతో వారి పిల్లలకు ఉచిత విద్యను అందించనున్నామని విశ్వసాయి విద్యాసంస్ధల చైర్మన్ డాక్టన్ ఎన్.సత్యనారాయణ, వైస్‌చైర్మన్ కృష్ణమోహన్‌లు శనివారం ప్రభాతవార్తకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు దేశ రక్షణలో వారి ప్రాణాలను సైతం పనంగా పెట్టి ప్రజలకు సేవ చేస్తున్న ఆర్మీ ఉద్యోగులను ఆదుకోవాలని తాము ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఆర్మీలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల పిల్లలకు నెల్లూరు, చిత్తూరులోని తమ కళాశాలల్లో ఇంటర్ ప్రధమ, ద్వితీయ సంవత్సరం విద్యతోపాటూ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణను ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ ఉచిత విద్య ను రానున్న విద్యాసంవత్సరంనుండే అమలు చేయనున్నామని స్పష్టంచేశారు. పదవీ విరమణ పొందిన ఆర్మీ ఉద్యోగుల పిల్లలకు సైతం 50శాతం రాయితీతో విద్యను అందిచనున్నామన్నారు. మరిన్ని వివరాలకు తమ కళాశాలల్లో సంప్రదించాలని వారు కోరారు.




## వన్యప్రాణి, ఎర్రచందనం సంరక్షణపై అవగాహనా సదస్సు



**మర్రిపాడు, మార్చి25ప్రభాతవార్త:** మర్రిపాడుమండలం చుంచులూరులో జిల్లా అటవీశాఖ అధికారి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు శనివారం వన్యప్రాణి, ఎర్రచందనం సంరక్షణపై అటవీశాఖ అధికారులు అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా డిఆర్ఒ రవీంద్రబాబు మాట్లాడుతూ వేసవికాలంలో అడవుల్లో నిప్పులు పడి చెట్లు పూర్తిగా కాలిపోతున్నందున వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందనా న్నరు. అడవుల్లో నిప్పులు పడి పెద్ద పెద్ద వృక్షాలు పూర్తిగా కాలిపోవడం వలన వన్యప్రాణులు అంతరించి పోతాయన్నారు. అడవిలో నివసించే జందువులకు నీటి తొట్టెలను ఏర్పాటు చేసి నీటి సరఫరా అంది స్తామన్నారు. అనంతరం ఫడ్స్ స్వచ్ఛందసంస్థ డైరెక్టర్ పి.వి.రమణయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్ణయాల మేరకు అడవులకు సమీపంలో ఉన్న గ్రామాల్లో 2004లో వనసంరక్షణ సమితులను ఏర్పాటు చేశామన్నారు. 15మంది సభ్యులను నియమించి అడవులను , వన్యప్రాణులను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని సూచించామని, వారు అడవుల్లో ఉన్న చెట్లను, జంతువులను,పక్షులను జీవ వైవిద్యానికి కృషి చేస్తున్నా రన్నారు. అనంతరం వైద్యశిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల వైద్యాధికారి గోపినాథ్ పాల్గొని బాలింతలు, గర్భవతులు, జ్వర పీడితులకు , జలుబు, దగ్గు వంటి రోగులకు వైద్యపరిక్షలు నర్విహజంచారు. ఈకార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, వనసంరక్షణ సమితి సభ్యులు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు, బీట్ ఆఫీసర్లు శ్రీరామరాజు, శివకుమార్, సంపత్, సాయికృష్ణ పాల్గొన్నారు.

## కౌలురైతు ఆత్మహత్య అత్యంత శోచనీయం



**బిట్రగుంట మార్చి25 ప్రభాతవార్త** బోగోలు మండలం పాత బిట్రగుంట గ్రామంలో అకాల వర్షానికి కౌలురైతు పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకోవటం ఎంతో విచారకరమని జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. బలవన్మరనానికి పాల్పడిన రైతు పార్ధీవదేహాన్ని శనివారం ఆయన సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లాలో గత 10రోజులుగా అకాల వర్షాలు కురుస్తున్నాయన్నారు. అ వర్షాలకు 10 ఎకరాలు సాగుచేసి చేతికి వచ్చిన పంట నష్టపోవటంతో తీవ్ర మనోవేదనకు గురైన రైతు ఆత్మహత్యకు పాల్పడారన్నారు. గత సోమవారం కౌలరైతులను ఆదుకోవాలని కలెక్టర్‌ను కలిని వినతిపత్రం ఇవ్వటం జరిగిందన్నారు. ప్రభుత్వం కూడా త్వరితగిన స్పందించి రైతులను, కౌలరైతులను ఆదుకోవాల్సిన అవసరంఉందన్నారు. జిల్లాలో సుమారు 11వేల ఎకరాల్లో చేతికి వచ్చిన పంట నష్టం జరిగిందని అదికారులు అంచనా వేస్తున్నారని, తడిచిన పంటను ఎండబెట్టేందుకు, భద్రపరిచేందుకు గోదాముల కోరత తీవ్రంగా ఉందన్నారు. వెంటనే ప్రభుత్వం వారికి ఆదుకోవాలని కోరారు. మరో రైతు ఆత్మహత్యకుపాల్పడకముందే నష్ట నివారణ చేపట్టాలని కోరారు.అలాగ తమ అదినేత పవన్‌కళ్యాణ్ కౌలరైతుల భాదలను చూడలేక స్వంత నిధులనుండి లక్షరూపాల ఆర్ధికసాయాన్ని ఒక్కో కుటుంబానికి అందించటం జరిగిందన్నారు. నాయకులు సుధీర్, రుషి, హేమచంద్ర యాదవ్, సాజహాన్, ప్రశాంత్‌గౌడ్ తదితరులు పాల్గన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ కోసం టీకాలు పంపిణీ



**కందుకూరు,మార్చి25,ప్రభాతవార్త** గాలికుంటు వ్యాధి నివారణ కోసం పశువులకు ఉచితంగా టీకాలు వేస్తున్నట్లు సర్పంచ్ ఆవుల మాధవరావు తెలిపారు.శనివారం కోవూరులోని పశువైద్యశాల పరిధిలోని పందలపాడు,జిల్లెలమూడి,నరిశెట్టివారిపాలెం,కొండికందుకూరు,పలుకూరు,విక్కిరాలపేట,బలిజపాలెం,కమ్మవారిపాలెం,జి.మేకపాడు గ్రామాల్లో టీకాలు సంబంధింతరైతు భరోసా కేంద్రాల్లో వేయడం జరిగింది.మండల వ్యాప్తంగా మార్చి 25నుంచి ఏప్రిల్ 24వరకు అన్ని గ్రామాల్లో టీకాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ మాధవరావు వెల్లడించారు.కోవూరు పశువైద్యశాలపరిధిలో 2వేల కేజీల పశుగ్రాస విత్తనాలు 75శాతం రాయితీతో అందిస్తున్నట్లు చెప్పారు.రైతులు సమీప రైతుభరోసా కేంద్రాల్లోకి వెళ్లి వెటర్నరీ వైద్యాధికారులను కలవాలని తదుపరి అందిస్తారని చెప్పారు.మండల పశువై ద్యాధికారి డాక్టర్ సుధాకర్, సహాయకులు విజయసాగర్,వేణు,లోకేష్,ప్రసాద్,శ్రీనివాసులు పలువురు రైతులు హాజరైయ్యారు.